





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 1 సంచిక : 158 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : శ్రీకాకుళం | శనివారం 20 జూన్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 158 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : SRIKAKULAM | SAT 20 JUNE 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur




## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

- హోంమంత్రి అనితపై వ్యాఖ్యల నేపథ్యంలో అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపిన కమిషన్
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న గుడివాడ అమర్‌నాథ్
- మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ భావన

- మిగతా 2లో



## కొడాలి నానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం అనుమతి

- 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నాని అనుచిత వ్యాఖ్యలు
- అప్పట్లో నానిపై విచారణకు అనుమతిని ఇవ్వని వైసీపీ ప్రభుత్వం
- కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు విచారణకు అనుమతించిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఘాటు వ్యాఖ్యలతో, బూతు పురాణాలతో నిత్యం వార్తల్లో నిలిచిన మాజీ మంత్రి కొడాలి నానికి కూటమి ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. నాటి పంచాయతీ

- మిగతా 2లో

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై
# సీబీఐ విచారణ జరపాలి

- సాయికృష్ణ ఇంటికి జగన్ వెళ్లేంత వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న అంబటి
- జగన్ వెళితే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా అని ప్రశ్న
- మరణాల వెనుక సీఐతో పాటు ఉన్నతాధికారుల హస్తం ఉందని ఆరోపణ



- మిగతా 2లో

## కోల్‌కతాలో పారిశ్రామిక దిగ్గజాలతో
# నారా లోకేశ్ వరుస భేటీలు

- ఏపీకి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి లోకేష్ కోల్‌కతా పర్యటన
- ఈవీ, సోలార్, స్టీల్, ఆగ్రో రంగాల దిగ్గజాలతో వరుస భేటీలు
- రాయలసీమలో సోలార్ హబ్, నెల్లూరులో ఈవీ యానోడ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అమరావతి, పారిశ్రామిక కారిడార్లను చూపుతూ పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీల ప్రతినిధుల హామీ



- మిగతా 2లో



## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు:
# సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు

పెన్ పవర్ డెస్క్:దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి)

- మిగతా 2లో

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు
# బాకీ ఉన్నారు



- సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు
- రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి
- దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

- మిగతా 2లో



## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన...
# జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) – 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి

- మిగతా 2లో

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

- విజయవాడ యువకుడు సాయి కృష్ణ అదృశ్యంపై సీఎం చంద్రబాబు స్పందన
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ అండ ఉంటుందని హామీ
- కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తు జరుగుతోందని వెల్లడి
- దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- మే 9 నుంచి కనిపించకుండా పోయిన సాయి కృష్ణ



- మిగతా 2లో

# అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- దాంతో చర్చలు కూడా వాయిదా

- మిగతా 2లో

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు..
# ట్రంప్‌నకు మెలోని కౌంటర్

పెన్ పవర్ డెస్క్:ఫ్రాన్స్ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి ఉబలాట పడ్డారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# కాపుల ఓట్ల కోసం వైసీపీ ప్రత్యేక వ్యూహం రెడీ చేసిందా?

వైసీపీ కాపు సామాజికవర్గం ఓట్లపై కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం ప్రారంభించింది. కూటమిలో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం లో నెలకొన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునేందుకు వడి వడిగా చర్యలను ప్రారంభించింది. ప్రధానంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పావులు కదుపుతోంది. గత రెండేళ్ల కాలంలో కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని కాపులు బలంగా నమ్ముతున్న సమయంలో వారికి తాము అండగా ఉన్నామంటూ వైసీపీ ముందుకు వస్తుంది.

కోనసీమ జిల్లాలో...

అందులో భాగంగానే కాపు నేతల సమావేశం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరగనుంది.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కోనసీమ జిల్లాలోలని వెంకటాయ పాలెంలో ఈ నెల 21వ తేదీన ఈ సమావేశం జరగనుంది. లంచ్ మీటింగ్ కు వైసీపీలో ఉన్న కీలక కాపునేతలకు ఆహ్వానం పలికారు.మరో రెండు విడతలుగా కాపు నేతల ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. భవిష్యత్ కార్యాచరణను చర్చించనున్నారు. వరస మీటింగ్ లు జరుపుతూ కాపు సామాజికవర్గం ఓట్లను ఆకట్టుకునేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

కాపు కార్పొరేషన్ ఉద్యోగాలకు...

కాపులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం, కాపు కార్పొరేషన్ కు నిధులను కేటాయించకపోవడం వంటి అంశాలతో ప్రధానంగా ఆ సామాజికవర్గంలో అసంతృప్తి నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ కు నివధులు కేటాయించే విషయాన్ని ఊరు వాడా తిరిగి ప్రత్యేకంగా సమావేశాలు పెట్టి చెప్పనున్నారు. అలాగే కాపు సామాజికవర్గం నుంచి కేవలం ఉప ముఖ్యమంత్రి పదవికే పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారని, మరో పదిహేనేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉంటారన్న పవన్ వ్యాఖ్యలను కూడా పదే పదే ప్రచారం చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునేందుకే వైసీపీ తొలి ప్రయత్నం మొదలు పెట్టిందనే చెప్పాలి.

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు.సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు."నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

- మొదటి పేజి తరువాయి

(దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు.

కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## అప్పట్లో తాడేపల్లిగూడెంలో సీఐ నాగరాజుపై తీవ్ర ఆరోపణలు..

# స్టేషన్‌లోనే సెటిల్‌మెంట్ల రాజకీయం?

- పాత్రికేయులకు అడ్డుకట్ట, ఫిర్యాదుదారులకు ఇబ్బందులు..
- నాగరాజు వ్యవహారశైలిపై మళ్లీ తాడేపల్లిగూడెంలో చర్చ
- స్టేషన్ గేట్లు మూసి సెటిల్‌మెంట్లు జరిగేవా? ఫిర్యాదుదారుల పట్ల దురుసు వ్యవహారం?
- మొన్నటి ఘటన తో నాగరాజు ప్రవర్తన ఇప్పటికీ తాడేపల్లి గూడెంలో చర్చే
- గెస్ట్ హౌస్‌లలో బేరసారాల ప్రచారం... ఆస్తులు, ప్రభావంపై స్థానిక వర్గాల్లో చర్చ

**తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమవుతున్నాయి. స్టేషన్‌లో సెటిల్‌మెంట్లు, పాత్రికేయుల ప్రవేశంపై ఆంక్షలు, ఫిర్యాదుదారుల పట్ల దురుసు ప్రవర్తన వంటి అంశాలపై పలువురు అప్పట్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు స్థానిక వర్గాలు గుర్తు చేస్తున్నాయి.**

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం జూన్ 19:**

తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన కాలంలో నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన వివిధ ఆరోపణలు ప్రస్తుతం మరోసారి చర్చకు వస్తున్నాయి. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, మీడియాతో సంబంధాల విషయంలో ఆయన తీరు వివాదాస్పదంగా మారిందని పలువురు అప్పట్లో ఆరోపించినట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

పట్టణంలోని కొంతమంది పాత్రికేయులను పోలీస్ స్టేషన్‌కు రానివ్వకుండా అడ్డుకునేవారని, ఎవరైనా సమాచారం కోసం స్టేషన్‌కు వస్తే "మీకు ఇక్కడ ఏమి పని?" అంటూ ప్రశ్నించేవారని ఆరోపణలు వినిపించాయి. అయితే ఒక టీవీ ఛానల్ ప్రతినిధితో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సమాచారం పంచుకునేవారని అప్పట్లో చర్చ సాగింది.ఫిర్యాదులతో స్టేషన్‌కు వచ్చిన సాధారణ ప్రజల పట్ల కూడా దురుసుగా వ్యవహరించేవారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. కొందరు బాధితులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సందర్భాల్లో సరైన స్పందన లభించలేదని, పోలీస్ స్టేషన్‌లో భయాందోళనల వాతావరణం నెలకొనేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు.కొన్ని ఘటనల్లో వ్యక్తులపై తీవ్రంగా దాడులు జరిగాయని, ఆ ఘటనల వల్ల బాధితులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయి. అనంతరం విషయం బయటకు రాకుండా రహస్యంగా వైద్యసేవలు అందించినట్లు ప్రచారం జరిగినా, అధికారికంగా అలాంటి అంశాలు ఎప్పుడూ ధృవీకరించబడలేదు.ఇక సెటిల్‌మెంట్ల వ్యవహారంలో నాగరాజు పేరు తరచూ వినిపించేదని స్థానిక రాజకీయ, వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. పోలీస్ స్టేషన్ గేట్లు మూసివేసి మరీ లోపల రాజీ చర్చలు నిర్వహించేవారని, కొన్ని వ్యవహారాల్లో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఒక సెటిల్‌మెంట్ వ్యవహారంలో రూ.50 లక్షల వరకు వసూలు చేశారనే ప్రచారం కూడా సాగింది.

సాయంత్రం సమయాల్లో భీమవరం రూరల్ సర్కిల్ పరిధిలోని ఒక మాజీ ఎమ్మెల్యేకు సంబంధించిన చేపల చెరువుల వద్ద ఉన్న గెస్ట్ హౌస్‌లు, తాడేపల్లిగూడెం రూరల్ ప్రాంతంలోని తోటల వద్ద బేరసారాలు జరిగేవన్న ఆరోపణలు వినిపించాయి. ఆర్థిక లావాదేవీలు అధికారిక వ్యవస్థకు దూరంగా సాగేవన్న చర్చ కూడా అప్పట్లో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

నాగరాజు పోలీస్ శాఖలోని ఒక ఉన్నతాధికారి బంధువు కావడంతో తన ప్రభావాన్ని ఉపయోగించుకునేవారని, తాను నిజాయితీపరుడిననే ప్రచారాన్ని కింది సిబ్బంది ద్వారా నిర్వహించేవారనే విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. మరోవైపు భారీ ఆస్తులు, విస్తారమైన భూములు, విలాసవంతమైన జీవనశైలి గురించి స్థానిక వర్గాల్లో తరచూ చర్చ నడిచేదని సమాచారం. మొత్తానికి ప్రజలను రక్షించాల్సిన రక్షకులే ... ప్రజలను పీక్కుతినే బక్షకులుగా మారితే .. సామాన్య ప్రజలు న్యాయం కోసం ఇంకెక్కడికి వెళ్లాలి... ?

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం

చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు."గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు.

సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సీఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సీఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు.

సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపించండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. చనిపోయిన సాయికృష్ణ కుటుంబం తాము జనసేన పార్టీ వారమని స్వయంగా చెబుతున్నా.. కూటమి నాయకులు ఆ ఇంటికెళ్లి పరామర్శించకపోగా, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటు. కనీసం ఆ తల్లి అడుగుతున్న సాయికృష్ణ అస్థికలను కూడా ఇవ్వకుండా మాయం చేశారు. జనసేన నాయకులుగా ఉండి సొంత క్యాడర్‌కు న్యాయం చేయలేనప్పుడు ఏం ప్రయోజనం?" అంటూ దుయ్యబట్టారు.

విపక్షంగా బాధితులకు న్యాయం చేయాలని తాము చూస్తుంటే కూటమి ప్రభుత్వం తమపై బురద జల్లడం దుర్మార్గమన్నారు. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార బలంతో సాయికృష్ణ కుటుంబాన్ని మాయ చేసి ఉండొచ్చు కానీ... నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థ పనితీరుపై, ప్రభుత్వ అరాచక పోకడలపై వైసీపీ చట్టపరమైన, రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తుందని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- మొదటి పేజి తరువాయి

గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు.

2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది. వివరణ ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని అమర్‌నాథ్‌ను నోటీసులో ఆదేశించారు. తన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో, అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాల బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ హెచ్చరించింది.

ఇటీవల మంత్రి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష వ్యాఖ్యలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని, ఆమె మేకప్‌తో గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి.అయితే, తన వ్యాఖ్యలపై అమర్‌నాథ్ తర్వాత స్పందించారు. టీడీపీ తన మాటలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తోందని ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ వర్గాన్ని గానీ కించపరచలేదని, ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే బదులిచ్చానని తెలిపారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో అనిత తీరు మారకపోతే ఇలాగే స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. సాయికృష్ణ కుటుంబాన్ని శుక్రవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణ జరుగుతోందని, దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఇవాళ స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లారు. ఆయనను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు. వారి గోడును ఓపికగా విన్న ముఖ్యమంత్రి, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మే 9న ఒక కేసు విచారణ నిమిత్తం కృష్ణలంక పోలీసులు సాయికృష్ణను తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది కస్టోడియల్ డెత్ అయి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సాయికృష్ణ అదృశ్యమయ్యాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే స్పందించిన ప్రభుత్వం, కృష్ణలంక సీఐ నాగార్జును సస్పెండ్ చేసింది. సింగపూర్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సీఎస్, డీజీపీలతో సమీక్ష నిర్వహించి, నిష్పాక్షిక విచారణకు సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమించారు. మరోవైపు, ఈ కేసుపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు విచారిస్తుండగా, తదుపరి విచారణ జూన్ 29కి వాయిదా పడింది.

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు.. ట్రంప్‌నకు మెలోని కౌంటర్

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఆయన వ్యాఖ్యల్ని మెలోని ఖండించారు. తానెప్పుడూ ఫొటో కోసం ప్రాధేయపడలేదని పేర్కొన్నారు. ఇలా చెప్పుకోవడం ట్రంప్‌నకు ఇదేం కొత్తకాదంటూ మండిపడ్డారు.ఇటాలియన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి వేడుకున్నారని ట్రంప్ అన్నారు. ఆమె పట్టుబట్టడంతో జాలిపడి ఫొటో దిగడానికి అంగీకరించానని పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను ఆమె తోసిపుచ్చారు. తాను గానీ, ఇటలీ దేశం గానీ ఎవరినీ బతిమిలాడదని స్పష్టం చేశారు. మిత్రదేశాల పట్ల ట్రంప్ ఇలా ప్రవర్తించడంపై విచారం వ్యక్తం చేశారు.ట్రంప్ వ్యాఖ్యలు తమ ప్రధానిని అవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజాని తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన జూన్ 21, 22 తేదీల్లో అమెరికాలో పర్యటించాల్సి ఉంది. గతంలో పోప్ వ్యవహారంలోనూ ట్రంప్, మెలోని మధ్య విభేదాలు తలెత్తాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని వ్యతిరేకించిన పోప్ వ్యాఖ్యలను ట్రంప్ తప్పుబడుతూ.. వామపక్ష తీవ్రవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదంటూ మెలోని ఖండించారు. ఇరాన్ విషయంలో తన చర్యలను విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. ఆమెకు ధైర్యం లేదని విమర్శించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గ్రామీణ ప్రజలకు మరింత చేరువ కావాలి పోస్టాఫీసులు





- బ్యాంకులకు ధీటుగా పోస్టాఫీసులు పనిచేయాలి
- పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి. దివాకర్ మూర్తి

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 19:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన ఆర్థిక సేవలు అందించేందుకు పోస్టాఫీసులు బ్యాంకులకు ధీటుగా పనిచేయాలని పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి. దివాకర్ మూర్తి అన్నారు.స్థానిక మండల కార్యాలయ సమావేశ మందిరంలో గూడెంకొత్తవీధి, సీలేరు, చింతపల్లి ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (బీపీఎంలు), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (ఏబీపీఎంలు)తో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోస్టల్ శాఖ పనితీరు, సేవల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే అంశాలపై దిశానిర్దేశం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయిన వెంటనే వారికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పోస్టాఫీసులు కేవలం ఉత్తరాల పంపిణీ కేంద్రాలుగానే కాకుండా పూర్తి స్థాయి ఆర్థిక సేవా కేంద్రాలుగా మారాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్‌పీఎల్‌ఐ), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎల్‌ఐ) పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పోస్టాఫీస్ పొదుపు పథకాల వినియోగాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.ముఖ్యంగా రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ), సేవింగ్స్ బ్యాంక్ (ఎస్‌బీ), సుకన్య సమృద్ధి యోజన, టైమ్ డిపాజిట్ (టీడీ) వంటి పథకాలలో ఎక్కువ మంది ఖాతాలు ప్రారంభించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు పరిమితంగా ఉన్న చోట పోస్టాఫీసులు ప్రజలకు ఆర్థిక సేవల కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఆధునిక బ్యాంకింగ్ సేవలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామంలో పోస్టల్ ఆర్థిక సేవలను విస్తరించి ప్రజలకు సులభమైన, నమ్మకమైన సేవలు అందించడమే శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా తిప్పికొడతాం

జర్రెల పేసా గ్రామసభలో మాదిరి చంటిబాబు హెచ్చరిక



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూన్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నిర్వహించిన పేసా గ్రామసభ, అఖిలపక్ష సమావేశంలో నాయకులు గిరిజన హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ, బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. గిరిజనుల సహజ సంపదను దోచుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఆదివాసీ యువత ముందుండి పోరాడాలని, గిరిజన హక్కులు, చట్టాలు, సంపదను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పేసా గ్రామసభ తీర్మానం లేకుండా ఎక్కడా మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి వీల్లేదని, బాక్సైట్ నమూనాలు సేకరించేందుకు కూడా ఎవరికి అనుమతి లేదని స్పష్టం చేశారు. గ్రామసభ నిర్ణయాలను ఉల్లంఘించే చర్యలను గిరిజనులు సహించబోరని అన్నారు.పేసా మండల గౌరవ అధ్యక్షుడు గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని సెగ్మెంట్ల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి త్వరలోనే జర్రెలలో మరో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొన్నారు.


# జర్రెలలో నేడు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పర్యటన



**బాక్సైట్ అంశంపై గిరిజనులకు సంఘీభావం**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 19:** మండలంలోని జర్రెల ప్రాంతంలో బాక్సైట్ నమూనాల సేకరణకు వచ్చిన వ్యక్తులను గిరిజనులు అడ్డుకుని, అనంతరం పోలీసులకు అప్పగించిన ఘటన నేపథ్యంలో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే శనివారం జర్రెలలో పర్యటించనున్నారు.బాక్సైట్ తవ్వకాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న గిరిజనులు, పరిసర గ్రామాల ప్రజలకు సంఘీభావం తెలియజేయడంతో పాటు వారికి ధైర్యం నింపే ఉద్దేశంతో ఎమ్మెల్యే నిరసన ర్యాలీలో పాల్గొననున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు వైసీపీ జీకేవీధి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. బాక్సైట్ తవ్వకాల అంశంపై గిరిజనుల అభిప్రాయాలకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# జన్ కళ్యాణ్ శిబిరాన్ని ప్రారంభించిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కేఎన్ఆర్



**గాజువాక: పెన్ పవర్, జూన్ 19:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పన్నెండు ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకొని అత్యధిక కాలం భారత ప్రధానమంత్రిగా సేవలందించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు నిర్వహిస్తున్న 12 ఏళ్లు -- నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాల శ్రేణిలో భాగంగా జన కళ్యాణ్ శిభిరాన్ని జిల్లా ఓబీసీ మరియు మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ప్రారంభించారు.

విమాన నగర్ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వంటి వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పించారు.

పలువురు మహిళలు తమ కుమార్తెల భవిష్యత్ భద్రత కోసం సుకన్య సమృద్ధి పథకంలో చేరారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ పన్నెండు సంవత్సరాలుగా సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ద్వారా ప్రజలు కుటుంబ ఆర్థిక రక్షణను పొందాలని కోరారు . పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలను కూడా ఈ పథకాలలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటుబుక్త శ్రీనివాసు ,సంక్షేమ కార్యక్రమ ఇంచార్జి పల్లి శ్రీనివాస్ నాయుడు ,అధ్యక్షులు రోణంకి విజయ చంద్రుడు ,మహిళా మోర్చా అధ్యక్షురాలు నాదెండ్ల జ్యోతి ,రాష్ట్ర కార్యనిర్వాహక రాలు ఈగలపటీ యువశ్రీ ,రాష్ట్ర కార్యవర్గ వలిరెడ్డి శ్రీనివాస్ మరియు కార్యక్రమ సమన్వయకర్త కిలపర్తి సత్యనారాయణ,కార్యదర్శి బొత్స జగదీష్, కోశాధికారి బమ్మిడి గోపాలరావు, కార్యక్రమ నిర్వాహకుడు ఆడారి సతీష్ ,వట్టికొల్ల శ్రీనివాస్ నాయుడు, పోస్టాఫీసు నుండి రాజు ,స్నేహ మరియు పోస్ట్ మాస్టర్ వెంకటరావు , పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓ మహిళ నిండు సభలో నీ స్థానం ఎక్కడ !

- ఏ యూ లో కూటమి సభా వేదికపై కానరాని మహిళా నేతలు
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల మాట దేవుడెరుగు
- కూటమి సభలో మహిళలకు గౌరవం లేదు
- స్టేట్ మహిళ డైరెక్టర్లను విస్మరించారంటూ పలువురు ఆవేదన




**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్ 19:** విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ వివాదానికి దారితీసింది.

సభ వేదికపై మహిళా నేతలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదంటూ అసంతృప్తి వ్యక్తమవుతోంది.

వేదికపై కూర్చునేందుకు ఒక్క మహిళా నేతకూ అవకాశం దక్కలేదని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల గురించి మాట్లాడే నాయకత్వం కనీస గౌరవం కూడా ఇవ్వలేదంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

ఈ వ్యవహారంపై కూటమి రాష్ట్రస్థాయి మహిళా నేతలకు అవమానం! అసహనం వ్యక్తం చేస్తూ, తమను నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బాక్సైట్ తవ్వకాలకు వస్తే ఐక్యంగా తిప్పికొడతాం

- జర్రెల గ్రామసభలో అఖిలపక్ష నేతలు, పేసా కమిటీ హెచ్చరిక
- గిరిజనుల అనుమతి లేకుండా ఎలాంటి అన్వేషణలు, తవ్వకాలు వద్దు -- గ్రామసభ తీర్మానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో పేసా గ్రామ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సమావేశమై కీలక తీర్మానాలు చేశారు. గిరిజనుల అనుమతి లేకుండా ఎలాంటి బాక్సైట్ అన్వేషణలు, తవ్వకాలు చేపట్టినా తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బాక్సైట్ కొండల వద్దకు వెళ్లి ఖనిజ నమూనాలను సేకరించి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా పేసా కమిటీ సభ్యులు, గ్రామస్తులు అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో ప్రశాంతంగా ఉన్న మన్యంలో మరోసారి బాక్సైట్ అంశం చర్చనీయాంశంగా మారిందన్నారు.సమావేశంలో మాట్లాడిన నాయకులు బాక్సైట్ తవ్వకాలు చేపడితే పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనుల హక్కులు, సహజ సంపదలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామసభల అనుమతి లేకుండా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.అలాగే గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ ఖనిజ నమూనాలు సేకరించేందుకు ప్రయత్నిస్తే వెంటనే



అప్రమత్తమై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. యువత గిరిజన హక్కులు, అడవులు, సహజ వనరుల పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పంచాయతీ పెద్ద రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు, పంచాయతీరాజ్ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీరవెంకట్, జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీటీసీలు



పసుపులేటి నాగమణి, లోవకుమారి, అంపురంగి బుజ్జిబాబు, సీపీఎం రాష్ట్ర నాయకుడు బోనంగి చిన్నయ్య పడాల్, చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మాజీ సర్పంచులు సిరిబాల బుజ్జిబాబు, విరోజి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పొత్తూరు కొండలరావు, మొట్టడం శరబన్నదొర, మాజీ జెడ్పీటీసీ నలిని, బీజేపీ నాయకులు కాకూరు శేఖర్, బోండ్ల చిరంజీవి, అచ్యుత్, జనసేన నాయకులు కొయ్యం బాలు, ఇమ్మానుయేల్, పొత్తూరు విష్ణుమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, వంతల చంటిబాబు, జేఏసీ నాయకులు నీలకంఠం, మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

- చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీ మల ఆనందరావు.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 19.** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాదిగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక సవరణ (సిర్ )కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీ మల ఆనంద్ రావు పిలుపునిచ్చారు.

శుక్రవారం చింతపల్లి మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ లో ఆయన అధ్యక్షతన బి ఎల్ ఓ ,బి ఎల్ తో ఇంటింటి డోర్ టు డోర్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే ఓటర్ల జాబితా ఖచ్చితంగా ఉండటం అత్యంత అవసరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా బూత్ ఇన్‌చార్జ్‌లకు ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన విధానాలపై అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే దిశగా పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో వీఆర్వో పండయ్య, బి ఎల్ వో అధికారులు గోవిందరావు, వంశీకృష్ణ, అరుణ కుమారి,టిడిపి పార్టీ నాయకులు చింతాడ చిన్న, సేవ ఈశ్వరమ్మ, కోరాబు గాంధీ పడాల, ముత్యం సత్యనారాయణ,చిన్నబాబు పాల్గొన్నారు.

# జర్రెల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం.. ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 19**:గూడెంకొత్తవీధి మండలం జర్రిల గ్రామ సచివాలయంలో పారిశుద్ధ్యం అటకెక్కింది. సచివాలయ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో స్థానికులు, పీసా కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ప్రతివారం ఫ్రైడే డ్రై డే, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించే సచివాలయ సిబ్బంది, తాము విధులు నిర్వహిస్తున్న కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందకపోవడంతో వారు విధులకు హాజరుకావడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.సచివాలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సచివాలయ పరిసరాలను శుభ్రపరచాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై గ్రామసభ నిర్వహణ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 19**:గూడెంకొత్తవీధి మండలం జీకేవీధి స్వర్ణ గ్రామ సచివాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించి గ్రామసభను నిర్వహించారు. ప్రత్యేక అధికారి గిరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సర్వే వివరాలను గ్రామస్తులకు వెల్లడించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలలో చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబాల నివాస పరిస్థితులు, తాగునీటి వనరుల లభ్యత, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్డి సౌకర్యం తదితర వివరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. సేకరించిన సమాచార జాబితాను గ్రామ సచివాలయంలో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ వివరాలను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే తెలియజేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసుపులేటి నాగమణి,గ్రామ సచివాలయ కార్యదర్శి పాల్, , పీసా అధ్యక్షుడు బలరాం, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు నలిని, పీసా ఉపాధ్యక్షుడు రామచంద్రుడు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చాక,ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్లకపోతే అడగండి.

**ఎంపీపీ కోరాబు అనూష దేవి.**



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 19.** చట్ట ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తే కూటమి చేసిన తప్పిదాలు ప్రజలకు తెలుస్తాయని భయపడి దాన్నుంచి తప్పించుకోవడానికి పన్నిన కుట్రలో భాగంగానే ఈరోజు పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అసెంబ్లీలోకి వెళ్లడం లేదని తరచూ విమర్శించడం సరికాదని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. చింతపల్లిలో ఆమె శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం రెండేళ్ల సంబరాలు జరుపుకున్న కార్యక్రమంలో టిడిపి పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఈ రెండేళ్ల కాలంలో పాడేరుకు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఏం చేశారని, ఎందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదని చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రాష్ట్రంలో పార్టీలన్నీ ఏకమై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఉన్న ఒక్క పార్టీకి కూడా ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా చట్టబద్ధంగా చెందాల్సిన హక్కులను కూడా కాలదన్ని ఈరోజు ఎమ్మెల్యేని అసెంబ్లీకి వెళ్లడం లేదనడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని విశ్వేశ్వర రాజు పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. గిరిజన ప్రాంతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉండడానికి తట్టుకోలేక ఈ విధమైన విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దృష్టి సారించాలని ఈశ్వరికి సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తామని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ముఖ్యమంత్రిని నిలదీయాలని ఆమె అన్నారు. త్వరితగతిన పూర్తి చేయాల్సిన మెడికల్ కళాశాలను ఎందుకు ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోకి పెడుతున్నారో నిలదీసే శక్తి మాజీ శాసనసభ్యులకు లేదా? అని ఆమె ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా అధికారులపై పెత్తనం చెల్లాయించాలన్న మీ ఆలోచన సరైనది కాదన్నారు. అధికారులు ఏది మంచో చెబుతుంటే వారిని తప్పు బట్టి వైసీపీకు అనుకూలంగా ఉంటున్నారని ముద్ర వేయడం కూడా సరైన పద్ధతి కాదన్నారు. విశ్వేశ్వర రాజు ప్రజల మనిషి అ ని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే వ్యక్తిని అందుకే ఆయన ఈశ్వరి పై ఘనవిజయం సాధించారన్నారు. ఆయన అసెంబ్లీలో ఉన్న బయట ఉన్న నిరంతర ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారన్నారు. కూటమి నిజమైన ప్రజాస్వామ్య పద్ధతులను పాటిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇచ్చి వారి గొంతు వినిపించే అవకాశం కల్పించాలన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా శాసనసభ్యులు అసెంబ్లీలోకి వెళ్లి సంతకం పెట్టి రావాలా ? అని ఆమె ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చినప్పుడే కదా గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలను అసెంబ్లీలో వినిపించడానికి అవకాశం ఉంటుందన్న విషయం శాసనసభ్యులుగా పనిచేసిన ఈశ్వరి కి తెలియకుండా ఉంటుందా అని ఆమె అన్నారు. ముందు ప్రజా సమస్యల పరిష్కారంలో చాలా చూపండని సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇచ్చిన తర్వాత, శాసనసభ్యులు అసెంబ్లీలోకి వెళ్లి గిరిజనుల సమస్యలపై తన వానిని వినిపించి తీరుతారని ఆమె అన్నారు. కూటమి చేసిన కుట్రల్లో వైసిపి వారిని బదనాం చేయాలనుకుంటే స్థానిక ఎన్నికల్లో కూడా ఆ మూడు పార్టీలకు ప్రజల బుద్ధి చెబుతారన్న విషయాన్ని ఈశ్వరి గుర్తు ఎరగాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి గణబాబు, మాజీ సర్పంచ్ దురియా పుష్పలత పాల్గొన్నారు..

# మత్తును వీడండి.ఉన్నత లక్ష్యాలను చేరండి.



- ఏకలవ్య పాఠశాలలో అవగాహన సదస్సు.
- విద్యార్థులకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జ్ఞానేశ్వరి దిశానిర్దేశం.

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 19.** మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన దిశగా పయనించాలని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. జ్ఞానేశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాంబాబుతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ చిన్న వయసులోనే మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడితే యువత ఉజ్వల భవిష్యత్తు ఎలా అంధకారమవుతుందో ఉదాహరణలతో వివరించారు. చదువుకునే వయసులో క్రమశిక్షణతో మెలగాలని, క్షణికానందానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆమె హితవు పలికారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు, యువతను మత్తుకు దూరం చేయడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచుతోందని ఎస్ఐ ఎన్.రాంబాబు తెలిపారు. పాఠశాల పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడినా తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం.. మత్తు పదార్థాలకు ఎల్లప్పుడూ దూరంగా ఉంటాం అంటూ విద్యార్థులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఏకలవ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాశిల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన కొయ్యూరు ఐటిడిపి నేతలు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 19:** కొయ్యూరు మండల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కె ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. శు క్రవారంఈ కార్యక్రమంలో కొయ్యూరు ఐటిడిపి మండల కోఆర్డినేట్, ఎస్ టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ. ఐటిడిపి కార్యదర్శి కూడా సతీష్ కుమార్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కినిబెరి వరలక్ష్మి పుష్ప గుచ్చాలతో శుభాకంక్షలు తెలియచేశారు. అనంతరం వారు తాసిల్దార్ కు పరిచయం అయ్యారు.

# "పీఎం జన్మన్" హౌసింగ్ బిల్లుల కోసం "ఏడాది"గా ఎదురు చూస్తున్న గిరిజనులు...!




**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 19:** మండలంలోని భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని దూరపాలెం గ్రామానికి చెందిన పలువురు పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ బిల్లులు ఇప్పటికీ విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన మర్రి బంగారి, మర్రి మిత్తో, మర్రి చిన్నబ్బాయి, మర్రి లక్ష్మి, మర్రి సత్తిబాబు, గమ్మెల లక్ష్మి తదితరులకు పీఎం జన్మన్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల మంజూరు జరిగినట్లు తెలిపారు. హౌసింగ్ అధికారి జే ఇ గోవిందరావు సూచన మేరకు త్వరగా బేస్‌మెంట్‌లు నిర్మించుకోవాలని చెప్పడంతో, ఉన్న ఇళ్లను తొలగించి వడ్డీకి డబ్బులు తెచ్చుకొని 2025 జూన్ నెలలో సొంత ఖర్చులతో బేస్‌మెంట్‌లు నిర్మించుకున్నామని లబ్ధిదారులు తెలిపారు.

అయితే నిర్మాణం పూర్తి చేసి ఏడాది గడిచినా ఇప్పటివరకు బిల్లులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని వారు వాపోయారు. ఈ విషయమై పలుమార్లు హౌసింగ్ కార్యాలయం చుట్టూ తిరిగినా, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సాంకేతిక కారణాల వల్ల బిల్లులు రిజెక్ట్ అయ్యాయని అధికారులు తెలిపినట్లు చెప్పారు.ఇటీవల ఆధార్, మొబైల్ నంబర్ లింక్ చేయించి ఓటీపీలు కూడా తీసుకున్నారని, ఖాతాల పరిశీలన కోసం అలా చేశామని అధికారులు చెప్పినట్లు లబ్ధిదారులు పేర్కొన్నారు. మరోవైపు, పీడీ కార్యాలయం నుంచి కూడా ఖాతాల మార్పుల ప్రక్రియ జరుగుతోందని సమాచారం అందిందన్నారు.ఈ విషయంపై హౌసింగ్ అధికారి జే ఇ గోవిందరావును సంప్రదించగా, తన పరిధిలో బిల్లుల ప్రక్రియ పూర్తిచేశానని, ఇకపై సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించినట్లు లబ్ధిదారులు తెలిపారు. ఏడాదిగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న తమకు వెంటనే న్యాయం చేసి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బ్యాంకులతో ధీటుగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయాలు పనిచేయాలి.

- పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ బి. దివాకర్ మూర్తి.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 19.** బ్యాంకులకు దీటుగా పోస్ట్ ఆఫీసులు పని చేయాలని పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ బి. దివాకర్ మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో చింతపల్లి గూడెం కొత్త వీధి మండలాల బిపియం, ఏబీపీఎంలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నగదు అకౌంట్లో పడిన వెంటనే పేమెంట్లను లబ్ధిదారులకు సకాలంలోనే చెల్లించాలన్నారు. అలాగే పోస్ట్ ఆఫీస్ యొక్క రూరల్ లైఫ్ ఇన్సూరెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్.బి అకౌంట్స్, ఎస్బిఐ అకౌంట్, సుకన్య డిటి అకౌంట్లో ఎక్కువగా ఓపెన్ చేసి బ్యాంకులతో సమానంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి గూడెం కొత్త వీధి సీలేరు బిపిఎంలు ఏబీవీపీఎంలు మరియు పోస్టల్ సిబ్బంది హాజరయ్యారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 19**:గూడెంకొత్తవీధి మండలం జీకేవీధి పంచాయతీ పరిధిలోని తీములబంధ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడి, బీఎల్‌వో వద్ద నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను పొందాలని సూచించారు. వాటిలో సరైన వివరాలను నమోదు చేసి, ప్రస్తుత ఫొటోలతో పాటు తిరిగి బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. తద్వారా వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ సక్రమంగా పూర్తవుతుందని తెలిపారు.అలాగే అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలు సహకరించి పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వో డేవిడ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పది రోజులు గడిచినా పాఠశాలకు రాని ఉపాధ్యాయుడు

**గొందిపల్లిలో విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూన్ 19**:కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా గొందిపల్లి గ్రామ పాఠశాలకు ఇప్పటివరకు ఉపాధ్యాయుడు హాజరుకాకపోవడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల ప్రారంభమైన తొలి రోజు నుంచే విద్యార్థులు ఉత్సాహంగా బడికి వస్తున్నప్పటికీ, వారికి పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ప్రతిరోజూ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయుడి కోసం ఎదురుచూసి, పాఠాలు జరగకపోవడంతో తిరిగి ఇళ్లకు వెళ్లిపోతున్నారని గ్రామస్తులు తెలిపారు.ఉపాధ్యాయుడి గైర్హాజరుతో విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠ్యాంశాల బోధన నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గొందిపల్లి పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థుల విద్యాభ్యాసానికి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



# ఓటర్ నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత.

- ఓటర్ల నవీకరణ సద్వినియోగం చేసుకోండి.
- టిడిపి క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు దొర



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 19 :**హుకుంపేట మండలం బి బొడ్డపుట్టు పంచాయతీ బొర్రా మామిడి గ్రామం లో ఈరోజు ఓటర్ల పరిశీలన జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 సంవత్సరాలు కలిగిన ప్రతి వ్యక్తి కి ఇది మంచి అవకాశం కల్పించింది. ఓటర్ల పరిశీలన గత 2002 లో జరిగింది.అప్పుడు నుంచి ఇప్పటి వరకు ఎంత మంది మైగ్రేషన్ లో ఉన్నారు, ఎంత మంది డెత్ లు ఉన్నారు.ఎంత మందికి మార్పులు చేర్పులు ఉన్నాయి అలాగే ఎంత మంది కొత్తగా నమోదులు ఉన్నాయి అనేదే ఈ వాటర్ సవరణ అనే కార్యక్రమం .ఉదాహరణ 2002 పెళ్లి అయిన ఆడపడుచులు ఎక్కడో వెళ్లి పోతారు, ఓటర్ల ఐడి లు అక్కడ ఉండదు, వాళ్ళు ఓటు వేయడానికి అవకాశం ఉండదు, ఓటు కొల్పోయే ప్రమాదం ఉంది, కాబట్టి ఈ పరిశీలన ఎంతో ముఖ్యమైనది.ప్రతి వ్యక్తి కూడా భవిష్యత్తులో ఓటు వేయడానికి అర్హులు కాబట్టి ప్రతి ఒక్కరూ కు కూడా సద్వినియోగం చేసుకోవాలని కూటమి పెద్దలు నరేంద్ర మోడీ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొనిదెల, పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సార్ ఓటర్ల పరిశీలన వినియోగంచు కోవాలని జన్ని మత్స్య రాజు దొర తెలియజేసారు, ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీటీసీ పాడి బాల్లన్న మరియు ఉప సర్పంచ్ సురడ,బోడన్న, బూత్ ఇంచార్జ్ వి, సాయికిరణ్ ,కో, కన్వీనర్ బి.పండన్న,బిఎల్ ఓ.జి.నూకరాజు, తదితరులు పాల్గొన్నారు .

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మారుతున్న వాతావరణ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండండి...!


రాజేంద్రపాలెం వైద్యాధికారి జగదీష్ నాయక్ గిరిజనులకు పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 19:** మండలంలోనిబూదరాళ్ల పంచాయతీ కునుకూరు గ్రామంలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం జరిగినఈ వైద్య శిబిరానికి సుమారు ఒక 50 మంది హాజరయ్యారు వారందరికీ వైద్యాధికారి చికిత్స చేసి మందులు ఇచ్చారు.ఊరంతా కలియతిరిగి పశువుల పాకలో గ్రామ మధ్యలో ఉండడం గమనించి కొంచెం ఊరికి దూరంగా ఉంచుకుని బురద నీరు గ్రామ మధ్యలో ఉండకుండా చూసుకోవాలని అలాగే నీటిని మరగపెట్టి త్రాగాలని జాగ్రత్తలు పాటించాలని వచ్చే వర్షాకాలంలో కలరా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి నీటిని మొరగపెట్టి త్రాగాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ పి హెచ్ ఎన్ భాగ్యవతి హెచ్.వి భూలోక హెల్త్ అసిస్టెంట్ రవి ఏఎన్ఎం వెంకటలక్ష్మి వరలక్ష్మి ఆశలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మజ్జివలస గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ అమిత్ బర్దర్

- బాల్య వివాహాలు మరియు మైనర్ వాహన చోధన గంజాయి నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించినపోలీస్ ఉన్నత అధికారులు




**హుకుంపేట పెన్ పవర్ జూన్ 19 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మజ్జివలస గ్రామంలో. ఎస్పీ అమిత్ బర్దర్ మరియు అరకు సీఐ ఎల్ హిమగిరి అరకు వేలి, అనంతగిరి మరియు హుకుంపేట ఎస్సైలు సందర్శించారు మజ్జి వలస గ్రామ ప్రజలతో సమావేశమై బాల్య వివాహం జరిగితే దాని అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి యువత చెడు వ్యాసనాలకు అంటే గంజాయి, నాటు సారా ,ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని తెలియజేశారు అలాగే ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు అందుకు ప్రజలు గ్రామ సమస్యలు కొన్ని ఎస్పీ కు వివరించారు అవి గ్రామంలో మంచినీటి సమస్య, వీధిలైట్లు మరియు ఆర్వో ప్లాంట్ కావాలని తెలియజేశారు అందుకు ఎస్పీ ఈ విషయాలన్నీ సంబంధిత అధికారులకు తెలియపరచి ఈ సమస్యల్ని పరిష్కరించేలా కృషి చేయిస్తానని తెలియజేశారు మరి ముఖ్యంగా గంజాయి ,నాటు సారా కు బానిసై మీ బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని తెలియజేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు మరియు మజ్జి వలస హైస్కూలలో సందర్శించి పిల్లలకు చదువు గురించి మనోధైర్యాన్ని ఇచ్చి పిల్లలు చెడు వ్యాసనులకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అరకు సీఐ ఎల్ హిమగిరి అనంతగిరి ఎస్సై కె శంకర్రావు మరియు హుకుంపేట ఎస్సై దుర్గా ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జి మాడుగుల పెన్ పవర్ జూన్ (19)** మండలంలో 17 పంచాయతీలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పి.వేణుగోపాల్ తెలిపారు 516 హైవే రహదారుల నిమిత్తం చెట్టు కొమ్మలను తొలగించి సరఫరా నిరంతరాయంగా కొనసాగడానికి చర్యలు తీసుకుంటున్న కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు

# మిడ్ డే మీల్స్ కార్మికులకు నో మీల్స్.



మిడ్ డే మిల్స్ కార్మికుల వేతనాల పెంపుపై ధర్నా

**హుకుంపేట పెంపవర్ జూన్ 19:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం.

మిడ్ డే మీల్స్ కార్మికుల వేతనాల పెంచాలి అంటూ సిఐటియు డిమాండ్ఈనెల 23వ తేదీన అల్లూరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద మధ్యాహ్న భోజనం కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లింగేటి సుందర్రావు, మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు కిలో చెన్నారావు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సుందర్ రావు మాట్లాడుతూ సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న వేతనాలు పెంచడం లేదని తద్వారా రోజు మిడ్ డే మీల్స్ పెడుతున్న కార్మికులకి తినడానికి తిండి కూడా ఉండట్లేదని అంతేకాకుండా పని ఒత్తిడి కూడా అధిక భారంగా. ఉందని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెంచాలని తెలిపారు. వంటకి గ్యాస్ సదుపాయం లేక కట్టెలతో వంట చేయడం భారంగా ఉంటుందని వాపోయారు. రోజంతా పనిచేసిన నెలకు కేవలం 3000 మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రోజురోజుకు మార్కెట్లో కూరగాయల ధరలు పెరుగుతున్న ఇచ్చే బిల్లు సరిపోడం లేదని అన్నారు తక్షణం మధ్యాహ్నం భోజనం కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23వ తేదీన జరిగే కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు ఐటిడి కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ జరుగుతుందని వారు తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.

- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి అన్నారు

**గుమ్మలక్ష్మీపురం జూన్ 19 పెన్ పవర్.**



కొమరాడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం నాడు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రిక్షాలను కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు మరింత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇంటింటి నుంచి చెత్తను సేకరించి,తడి--పొడి చెత్తను వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు.ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని,గ్రామాల అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మండల అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జర్రెల ఘటనకు కూటమి ప్రభుత్వానికి సంబంధం లేదు




బాక్సైట్ తవ్వకాలపై ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచనలు లేవన్న కూటమి నాయకులు

గిరిజన ప్రాంత అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూన్ 19:**గూడెంకొత్తవీధి మండలం జర్రెల గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల జరిగిన ఘటనకు కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని కూటమి పార్టీల నాయకులు స్పష్టం చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రైవేటు కంపెనీల పేర్లు చెప్పుకొని ప్రాంతంలోకి వచ్చి గందరగోళం సృష్టించారని, వారిని స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధిపైనే కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. బాక్సైట్ తవ్వకాలపై ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయడం లేదని, గిరిజన ప్రాంత ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాలకు కూటమి ప్రభుత్వం పాల్పడదని స్పష్టం చేశారు.గత ఐదేళ్లలో అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. ఒకవేళ బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన ప్రయత్నాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే, కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులంతా కలిసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని నిలిపివేయడానికి కృషి చేస్తామని తెలిపారు.గిరిజన ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను సమర్థించబోమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీరవెంకట్, టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్చితరావు, బీజేపీ నాయకుడు బోండ్ల చిరంజీవి, జనసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి కొయ్యం ఇమ్మానుయేల్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పాండురాజు, బీజేపీ నాయకుడు వేముల పాలు, టీడీపీ నాయకులు రీమల బుజ్జిబాబు, భూపతి, జనసేన నాయకులు వనపల ఈశ్వరరావు, పాంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి సప్లి మెంటిరీ ఫలితాల్లో ఆశ్రమ పాఠశాలల్లో 97 శాతం ఉత్తీర్ణత.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 19:** ఈ ఏడాది మే లో నిర్వహించిన పదో తరగతి సప్లీ మెంటరీ పరీక్షల్లో కొయ్యూరు మండలంలో ఉన్న ఆశ్రమ పారశాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పలువురు గిరిజన సంక్షేమ ఆశ్రమ పారశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ మేరకు కొయ్యూరు సి హెచ్ స్కూల్ ఒన్ నుంచి 42 మంది హాజరు కాగా 39 మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, సి హెచ్ స్కూల్ టూ బాయ్స్ పారశాలలో 17 మంది హాజరు కాగా 17 మంది ఉత్తీర్ణత పొందినట్టు హెచ్ ఎం లు శ్రీనివాసరావు, దట్టెం మురళీకృష్ణ తెలిపారు. అలాగే కొమ్మిక ఆశ్రమ బాలికల పారశాలలో 22 మంది, రవాణాపల్లి ఆశ్రమ బాలికల పారశాలలో 23, కొయ్యూరు ఆశ్రమ బాలికల పారశాలలో 35, వై ఎన్ పాకలు ఆశ్రమ బాలికల పారశాలలో 23 మంది, పి మాకవరం ఆశ్రమ బాలికల పారశాలలో 39 (శత శాతం) మంది, శరభన్నపాలెం లో 23 మంది, డౌనూరు లో బాలురు 26 మంది, చిట్టెంపాడు లో 13, నడింపాలేం ఆశ్రమ పారశాలలో బాలురు 32 మంది, విద్యార్థినీ,విద్యార్థులు ఈ సప్లీ మెంటరీ పరీక్షల్లో ఫలితాలను పొందినట్టు ఆయా ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అలాగే ఏపీ ఆర్ గురుకుల పారశాల నుంచి హాజరైనా 29 మందికి,29 మంది ఉత్తీర్ణత పొందిగా, ప్రభుత్వం ఉన్నత పారశాల నుంచి 43 మంది, కస్తూరీ భా పారశాలలో 21 మంది హాజరు కాగా 21 మంది ఉత్తీర్ణత పొందినట్టు ప్రినిపాల్ కె.పద్మ తెలిపారు. కొయ్యూరు మండలం నుంచి సప్లీ మెంటరీ పరీక్షలకు హాజరైన 236 మందిలో 217 ఉత్తీర్ణత పొంది 97 శాతం సాధించినట్టు ఆయా హెచ్ ఎం లు తెలిపారు. అలాగే కస్తూరీ భా, ప్రభుత్వ ఉన్నత, ఏపీ ఆర్ పారశాలల్లో ఈ సప్లీ మెంటరీ పరీక్షలు వ్రాసిన విద్యార్థుల్లో శత శాతం ఉత్తీర్ణత పొందినట్టు ఆయా ప్రిన్సిపాల్స్ తెలియజేశారు. సప్లీ మెంటరీ పరీక్ష ఫలితాల్లో ఆశ్రమ పారశాలల్లో 97 శాతం ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ, విధ్యార్థులకు ఆయా ఆశ్రమ పారశాలల ప్రధానోపాధ్యాయులు కు ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, మండల విద్యాశాఖ అధికార్లు సింహాచలం, కిషోర్ కుమార్ లు అభినందనలు తెలిపారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య...



**నాతవరం, పెన్ పవర్ (జూన్ 19):** మండలంలో గల చిన్న జగ్గంపేట గ్రామానికి చెందిన తాడే వెంకటరమణ (29) అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై వై. తారకేశ్వరరావు అందించిన వివరాల మేరకు వెంకటరమణ మద్యానికి బానిసై వివిధ వ్యక్తుల వద్ద అప్పులు చేశాడు. అలాగే తన భార్యకు చెందిన చెవి దుద్దులను కూడా తాకట్టు పెట్టాడు. ఈ విషయంపై భార్య మందలిస్తూ ముగ్గురు పిల్లల పోషణ ఎలా జరుగుతుందని ప్రశ్నించడంతో మనస్తాపానికి గురైన వెంకటరమణ తన పొలంలో గడ్డి మందు సేవించాడు. అతడు అస్వస్థతకు గురై వాంతులు చేసుకోవడం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## బొందుగుడాలో మంచి నీరు సదుపాయం కల్పించాలి.

- సిపిఎం పార్టీ అధ్వర్యంలో మాదల సచివాలయం బిందెలతో నిరసన.
- సీపీఎం



**అరకులోయ పెన్ పవర్ 19:** అరకులోయ మండలం మాదల పంచాయతీ బొందు గుడా గ్రామం ప్రజలు మంచి నీరు సదుపాయం లేక ఊట గడ్డ నుండి వచ్చే బురద నీరు త్రాగడం వలన అనారోగ్యానికి గురి అవుతుతున్నామనీ, వేసవి కాలంలో వస్తె ఊట గడ్డ ఎండి పోయి చుక్క నీరు దొరికాక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాముమాదల పంచాయితీ పరిధి నుండి 2 కిలోమీటర్ల ఉన్న బొందు గుడా గ్రామంలోకనీసం రోడ్డు సదుపాయం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాము, ఆరోగ్యం బాగా లేనిపుడు హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లలేకపోతున్నారు గతంలో అధికారులకు చాలా సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది పంచాయితీ ప్రజా ప్రతినిధులు కూడా తెలియజేయడం జరిగింది. ఎన్నికలు సమయం లో కనిపించే నాయకులు సమస్య వస్తే పట్టించుకోకుండా తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు మేము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు కనీసం గ్రామాలు కూడా రావటం లేదు ఎన్నోసార్లు వినతి పత్రం రూపం తెలియజేయడం జరిగింది కనీసం మా గ్రామంలో రోడ్డు మంచినీరు సదుపాయాలు కోసం ఎన్నోసార్లు తెలియజేయడం జరిగింది ఇప్పటివరకు కూడా మా గ్రామంలో పర్యటన చేసిన సందర్భం లేదు. మా గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని రోడ్డు సదుపాయం మంచినీరు సదుపాయం కల్పించాలని మాదల సచివాలయం ముట్టాడి కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రామన్న సీపీఎం మండల కమిటీ సభ్యులు కె రమేష్ సిపిఎం పంచాయతీ నాయకులు కె అప్పన్న కె గోపాల్ జి చందు తామల శ్రీను గ్రామస్తులు కన్నయ్య పోతురాజు హరి కాంతమ్మ రాధమ్మ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పితల మూర్తి యాదవ్ కి"సర్" పై అనుచిత వ్యాఖ్యలు తగదు

- టీడీపీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ బొట్టా వెంకట రమణ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూన్ 19:** కూటమి ప్రభుత్వంలో కలిసి ఉంటూ తూర్పు నియోజకవర్గం లో ఓట్ల చోరీ జరుగుతోందని, "మా యొక్క ఇంట్లో అనగా రక్త సంబంధీకులు ఓట్లు తొలగించారని" జిల్లా కలెక్టర్ కు పితల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేయడం విచారకరమని,బూత్ నెంబర్ 225, సీరియల్ నెంబర్ 90 నుండి 97 వరకు వారి యొక్క కుటుంబ సభ్యుల ఓట్లు యథావిధిగా ఉన్నాయని,

ప్రస్తుతం ఓట్ల తొలగింపు కార్యక్రమం జరగడం లేదు. ఓట్ల మ్యాపింగ్ మాత్రమే అధికారులు పరిశీలిస్తున్నారని,టిడిపి పార్లమెంటరీ విభాగం ఉపాధ్యక్షులు బొట్టా వెంకట రమణ,అన్నారు.


"ఇలాంటి ఆరోపణలు చేయడం మూర్తి యాదవ్ కు తగదని ప్రజలను పక్కదారి పట్టించడం కాదని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పెద్దలు ఓట్లు తొలగింపు చేశారన్న ఆరోపణలు పూర్తిగా అసత్య ప్రచారమని,

వైసీపీ వాళ్లకు ఇన్‌డైరెక్ట్‌గా పత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.

## చేపలు వేటకు వెళ్లి బొంద్రుగూడ గెడ్డలో గల్లంతైన ఓ వ్యక్తి

గల్లంతైన వ్యక్తి కోసం నాటు పడవతో గాలించిన లభించని ఆచూకీ.

జరిగిన ఘటనపై పోలీసులకు సమాచారం అందించమన్న కుటుంబ సభ్యులు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 19.** మండలంలో గల జోలపుట్టు పంచాయతీ, బొంద్రుగూడ గ్రామానికి చెందిన నరంజి అద్దు (45) అనే వ్యక్తి బొంద్రుగూడ గెడ్డ బలిఘాట్ వద్ద చేపలు వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. గల్లంతైన అద్దు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 4గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులతో కలిసి చేపలు వేటకు వెళ్లడని, చేపల కొరకు వలలు వేస్తూ గెడ్డలో గల్లంతైయినట్లు తనతో వెళ్లినవారు తెలిపారు అన్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎంతసేపు గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదని, ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించామని, రెస్క్యూ టీం ను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కోరారు. గల్లంతైన వ్యక్తికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. జరిగిన ఘటనపై స్థానిక ఎస్సైకు వివరణ కోరగా పూర్తి విషయాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. అయితే ఈ విషయమై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. గెడ్డలో యువకుడు గల్లంతవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బాక్సైట్ జోలికొస్తే ఖబడ్దార్- యువత మేలుకో!

**బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా తిప్పికొడతాం**

**జర్రెల పేసా గ్రామసభలో మాదిరి చంటిబాబు**

**గూడెంకొత్తవీధి,నేటి శుభోదయ,జూన్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నిర్వహించిన పేసా గ్రామసభ, అఖిలపక్ష సమావేశంలో నాయకులు గిరిజన హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ, బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. గిరిజనుల సహజ సంపదను దోచుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఆదివాసీ యువత ముందుండి పోరాడాలని, గిరిజన హక్కులు, చట్టాలు, సంపదను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేసా గ్రామసభ తీర్మానం లేకుండా ఎక్కడా మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి వీల్లేదని, బాక్సైట్ నమూనాలు సేకరించేందుకు కూడా ఎవరికి అనుమతి లేదని స్పష్టం చేశారు. గ్రామసభ నిర్ణయాలను ఉల్లంఘించే చర్యలను గిరిజనులు సహించబోరని అన్నారు. పేసా మండల గౌరవ అధ్యక్షుడు గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని సెగ్మెంట్ల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి త్వరలోనే జర్రెలలో మరో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొన్నారు.



# 21న డీఎస్ఏ మైదానంలో యోగాంధ్ర







**విజయవంతానికి సమష్టిగా కృషి చేయాలి: జేసీ అపూర్వ భరత్**

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 19:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న కాకినాడ డీఎస్ఏ మైదానంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జేసీ అపూర్వ భరత్ అధ్యక్షతన యోగాంధ్ర-2026 నిర్వహణపై పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, విద్య, వైద్య, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, ఈనెల 21న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) మైదానంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన బాధ్యతలు, సమన్వయ చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయి కార్యక్రమం సజావుగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎస్ఏ మైదానంలో నిర్వహించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొని యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడీసీ కేపీ సుధాకర్, డీఆర్డీఏ ఏపీడీ జిలానీ, జిల్లా ఆయుష్ అధికారి ఆలీ, విద్య, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ బాధ్యతల స్వీకరణ





**కాకినాడ, పెన్ పవర్,జూన్ 19:** కాకినాడ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఎపిపిఎస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పోలీసు పరిపాలనకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జిల్లా పోలీసు వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం కాకినాడ డీఎస్పీ (ఏఆర్) వీజీ శ్రీహరి రావు, ఎస్బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎంవీవీ సత్యనారాయణమూర్తి, పీఏ టు అడిషనల్ ఎస్పీ కె. రామిరెడ్డి తదితరులతో పాటు పలువురు సీఐలు, ఎస్సైలు నూతన అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా పోలీసు శాఖలో నూతన బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మహంతి కిషోర్ కుమార్‌కు అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు.

* ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. స్వరాజ్యలక్ష్మి.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:** తాడేపల్లిగూడెం ప్రొహెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయరాదని అట్లు చేసిన యెడల క్రిమినల్ కేసులు పెట్టబడునని అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసి సాధారణ ప్రజానీకానికి ఏ విధమైన ఇబ్బంది కలుగజేయరాదని ఆమె కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం అలవాటు ఉన్నవారు ప్రభుత్వం అనుమతించిన పర్మిట్ రూముల్లో గాని ఎవరి ఇంటి వద్ద వారే గాని సేవించవచ్చునని అట్లుగాక అనుమతి లేని బహిరంగ ప్రదేశాల్లో దాబాల్లో ఇతర ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఆరు దొరబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కొవ్వూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి బాధ్యతల స్వీకరణ




**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 19:** కొవ్వూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా సేవలందించారు. అక్కడ ఆయన కనబరిచిన ప్రతిభ, ఉత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఆయనకు ఎంపీడీఓగా పదోన్నతి కల్పిస్తూ కొవ్వూరుకు బదిలీ చేసింది. ఈ రోజు ఉదయం కొవ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న నూతన ఎంపీడీఓ వెంకట రెడ్డికి కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ పారదర్శకంగా అందిస్తామన్నారు. మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కారుమూరి సునీల్ అరెస్టును ఖండించిన వైసీపీ శ్రేణులు




**ఏలూరు జూన్ 19 పెన్ పవర్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జీ కారుమూరి సునీల్ కుమార్ అరెస్టును ఖండిస్తూ శుక్రవారం ఏలూరు పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కక్ష పూరితంగా వేధిస్తూ అక్రమ అరెస్టులు చేయడాన్ని ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయప్రకాష్,ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి పల్లెలో బెల్ట్ షాపులు, మద్యం షాపుల్లో అధిక ధరలకు అమ్మకాలు, వాటిని ప్రశ్నిస్తున్నందుకు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.

## మోహనాపురంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గంగవరం, పెన్ పవర్, జూన్ 19:** గంగవరం మండలం మొహనాపురం గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.దూర ప్రాంతాల్లో నివసిస్తూ వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్న గిరిజన, గ్రామీణ ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఏడు గ్రామాల్లో ఈ నెల షెడ్యూల్ ప్రకారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.
మొహనాపురం గ్రామంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులను వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దేటి వెంకటరెడ్డి, రాంబాబు, మద్దివీటి శివరామ భూపతి దేవ్, నేసం కన్నయ్య, బుర్రే రాజా, ఏఎన్ఎం రత్నకుమారి, డాక్టర్ నిఖిత్, జీఎఎన్ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశా వర్కర్ సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రిఫర్ చేసి వదిలించుకోవటం కాదు



* రోగులు కోలుకున్నాక డిశ్చార్జ్ చేయండి
* ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు జూన్ 19 పెన్ పవర్:** ఏలూరు సర్వజన ఆసుపత్రి అంటే ప్రజలకు భరోసా పెరిగేలా చర్యలు చేపట్టండి": వైద్య అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.
ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి. శ్యామల శుక్రవారం ఉదయం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసారు.ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనాటమి విభాగం హెచ్వోడీగా పనిచేస్తున్న శ్యామల గారిని ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటే ఎన్నో ఏళ్లుగా చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలు వైద్యం కోసం, అత్యవసర వైద్య సేవల కోసం ఎంతో నమ్మకంతో వస్తుంటారని, అయితే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాల గా రూపాంతరం చెందిన తరువాత ఇక్కడ వైద్య సేవల కన్నా పేషంట్లను విజయవాడ గుంటూరుకు రిఫర్ చేస్తున్న ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుందని, ఈ అంశాన్ని ఒక సవాలుగా తీసుకుని పేషెంట్లను రిఫర్ చేసి పంపించేయడం కాకుండా అటువంటి మెరుగైన వైద్య చికిత్సలను ఇక్కడే అందించి ప్రజలకు అండగా నిలిచే విధంగా, ఏలూరు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటే ప్రజలకు మరింత భరోసా కల్పించేలా కృషి చేయాలని సూచించారు.

## దుగ్గిరాల ఫ్లైఓవర్ వద్ద కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు



**ఏలూరు జూన్ 19 పెన్ పవర్ :** రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో దుగ్గిరాల ఫ్లైఓవర్ వద్ద కాన్వెక్స్ మిర్రర్స్ శుక్రవారం ఏర్పాటు చేశారుదుగ్గిరాల ఫ్లైఓవర్ కింద,సర్వీస్ రోడ్ల నుండి హైవేకి అనుసంధానమయ్యే మార్గంలో విజిబులిటీ లోపించడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.గతంలో ఇక్కడ కాలేజీ బస్సు ప్రమాదం వంటి దురదృష్టకర సంఘటనలు జరిగిన నేపథ్యంలో, ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దుగ్గిరాల ఫ్లైఓవర్ కింద అత్యాధునిక 'కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేశారు.మలుపుల వద్ద మరియు హైవేకి ఎక్కే మార్గాల్లో వాహనదారులకు అవతలి వైపు నుండి వస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించేలా చేయడం. బ్లైండ్ స్పాట్స్ ని తొలగించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను మరియు సంఖ్యను తగ్గించడం.సామాజిక బాధ్యతతో సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వారు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు మరియు విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు
ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు డెంటల్ కళాశాల సిబ్బంది
ఏఈ మహేష్ డి టి ఆర్ బి ఎన్ హెచ్16 పీఆర్ఓ రామరాజు సెయింట్ జోసెఫ్ డెంటల్ నర్సింగ్ కాలేజ్ ప్రతినిధులు రెవ. ఫాదర్ పి. జాకబ్ కరస్పాండెంట్
రెవ. ఫాదర్ కె. జోసెఫ్ అడ్మినిస్ట్రేటర్, రెవ. ఫాదర్ రాజు కరస్పాండెంట్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్డా. ఎన్. స్లీవా రాజు ప్రిన్సిపల్, డా. ఎ. అనూరాధ, డా. ఎ. అరుణ్ వైస్ ప్రిన్సిపల్స్ డా. ఎం. పావన సంధ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. టి. ప్రశాంత్, ఏపీవో పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ సిబ్బంది మరియు రోవర్స్ బృందం. పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు

### ఎమ్మెల్యే రూ.10వేలు ఆర్థిక సహాయం



**ఏలూరు జూన్ 19 పెన్ పవర్** దెందులూరు మండలం లోని కాశీ కాలనీకి చెందిన వృద్ధురాలు తోట సోమమ్మ ఆమె కుమార్తె చుక్కారమణ కి చెందిన ఇల్లు రేకుల షెడ్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించగా బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో సమాచారం అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘటన ప్రాంతానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారికి అండగా నిలుస్తూ తక్షణ సహాయంగా రూ10,వేల ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు ప్రభుత్వం తరఫున 50 కేజీల బియ్యాన్ని, నిత్యవసర వస్తువుల కిట్టును కూడా అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితులు తమకు అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో దెందులూరు సహకార సొసైటీ చైర్మన్ గారపాటి కొండయ్య చౌదరి, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, దెందులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బీసీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు , జిల్లా తెలుగుదేశం కమిటీ సభ్యులు తిలక్, దెందులూరు ఎమ్మార్వో బత్తిన సుమతి మండల పరిషత్ సూపరింటెండెంట్ భీమరాజు,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర యూనిఫామ్స్ పంపిణీ.. ఎంఈఓ శ్రీనివాసరావు.



**అడ్డతీగల పెన్ పవర్,జూన్ 19;** సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం ఎంఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో ఉన్న 94 పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా విద్యార్థులకుయూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు, బెల్టు అందజేయడం జరిగిందని ఎంఈఓ శ్రీనివాస రావు తెలిపారు.మిగిలిన వస్తువులు తొందరలోనే పాఠశాలలకు పంపిణీ చేయుట జరుగుతుంది అని మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసరావు తెలియజేశారు.

# విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై ఆర్‌సీబీ సీఈవో క్లారిటీ.. ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

**కోహ్లీ మరో 3-4 ఏళ్లు ఆడతాడని స్పష్టం చేసిన రాజేశ్ మీనన్**

**ఆర్‌సీబీ, విరాట్ ఒకే నాణేనికి రెండు వైపులని అభివర్ణించిన వైనం**

**కోహ్లీలో సత్తా, ఫిట్‌నెస్ తగ్గలేదని.. అతని ఆకలి చావదని ప్రశంస**

**రిటైర్మెంట్ తర్వాత కూడా కోహ్లీ ఆర్‌సీబీతోనే ఉంటాడని వెల్లడి**

**ఐపీఎల్ 2026లో అద్భుత ఫామ్‌తో జట్టుకు టైటిల్ అందించిన కోహ్లీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ భవిష్యత్తుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) సీఈవో రాజేశ్ మీనన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీ కనీసం మరో మూడు, నాలుగేళ్లు ఆర్‌సీబీ తరఫున ఆడతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోహ్లీలో ఆట పట్ల ఆకలి, ఫిట్‌నెస్ ఏమాత్రం తగ్గలేదని, అతని రిటైర్మెంట్ ఇప్పట్లో ఉండబోదని స్పష్టం చేశారు. అంతేకాదు, ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కూడా కోహ్లీ ఆర్‌సీబీతోనే తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడని చెప్పడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.
సీఎన్‌బీసీ టీవీ18తో మాట్లాడుతూ రాజేశ్ మీనన్ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఆర్‌సీబీ, విరాట్ ఒకే నాణేనికి రెండు వైపుల వంటివారు. ఒకవేళ ఆటగాడిగా కోహ్లీ కెరీర్ ముగిసిన తర్వాత కూడా అతడు లేని ఆర్‌సీబీని ఊహించుకోలేను. అయితే, రాబోయే మూడు, నాలుగేళ్ల పాటు అతను కచ్చితంగా ఆడతాడు. అతడు చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతనిలోని ఆకలి ఎప్పటికీ చావదు. ఈ ఐపీఎల్ సీజన్‌లో మీరు అతని ఎనర్జీ, పరుగులు, దూకుడు అన్నీ చూశారు. కాబట్టి మరో నాలుగు సంవత్సరాలు ఆడటంలో ఎటువంటి సందేహం లేదు" అని మీనన్ పేర్కొన్నారు.
రాజేశ్ మీనన్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. ఈ టోర్నీలో 675 పరుగులతో నాలుగో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా తన ఐపీఎల్ కెరీర్‌లోనే అత్యుత్తమంగా 165.84 స్ట్రైక్ రేటును నమోదు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అత్యంత కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో 75 పరుగులతో అజేయంగా నిలిచి, ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో వరుసగా రెండు టైటిళ్లు గెలిచిన మూడో జట్టుగా ఆర్‌సీబీ చరిత్ర సృష్టించింది.
ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి మూలస్తంభంలా నిలిచాడు. ఈ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు (9,336), అత్యధిక సెంచరీలు (8) చేసిన ఆటగాడిగా తిరుగులేని రికార్డులను నెలకొల్పాడు. 2016లో ఒకే సీజన్‌లో 973 పరుగులు చేసి అసాధారణ ఫీట్‌ను అందుకున్నాడు.
కేవలం ఐపీఎల్‌లోనే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లోనూ విరాట్ కోహ్లీ తనదైన ముద్ర వేశాడు. తన దూకుడైన కెప్టెన్సీ, నిలకడైన బ్యాటింగ్, ఉన్నతమైన ఫిట్‌నెస్ ప్రమాణాలతో భారత క్రికెట్ స్వరూపాన్నే మార్చేశాడు. ఐసీసీ టెస్టు, వన్డే, టీ20 ర్యాంకింగ్స్‌లో ఏకకాలంలో నంబర్ వన్ స్థానంలో నిలిచిన ఏకైక భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ నేపథ్యంలో కోహ్లీ భవిష్యత్తుపై ఆర్‌సీబీ సీఈవో చేసిన వ్యాఖ్యలు ఫ్రాంచైజీకి అతనిపై ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని తెలియజేస్తున్నాయి.

# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి యువరాజ్ సింగ్ ఎంట్రీ?.. ఐపీఎల్ 2027కు భారీ ప్లాన్స్!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఖ్రూా 2027) రాబోయే సీజన్‌కు ముందే ఒక బిగ్గెస్ట్ అప్‌డేట్ క్రికెట్ వర్గాల్లో హల్‌చల్ చేస్తోంది. టీమిండియా లెజెండరీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ (బజతీుయ వాఱఅస్త్రష్ఠ) మెంటార్/కోచ్ అవతారం ఎత్తబోతున్నాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఢిల్లీ క్యాపిటల్స్ (ఱవశ్రీష్ట్రఱ ఝుజూఝ్ఖుశ్రీం) జట్టు.. తమ తొలి ట్రోఫీ లక్ష్యంగా యువరాజ్ సింగ్‌ను కోచింగ్ స్టాఫ్‌లోకి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. యువీకి ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఇదే మొదటి కోచింగ్ కావడం విశేషం.

**లేట్‌గా వచ్చినా.. లేటెస్ట్‌గా వస్తున్న యువీ:**
టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఢిల్లీ క్యాపిటల్స్ సీనియర్ ప్రతినిధి ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేశారు. యువరాజ్ సింగ్ లాంటి లెజెండ్ డగౌట్‌లో ఉండాలని ఎవరు కోరుకోరు?.. ఆయన కోచింగ్ రేసులోకి కాస్త లేట్‌గా వచ్చి ఉండొచ్చు, కానీ అతనికి యువ ఆటగాళ్లను ఎలా గైడ్ చేయాలో బాగా తెలుసు.. అతను కేవలం ఫోన్లలో సలహాలు ఇచ్చే టైప్ కాదు.. ఎండనక, వాననక గంటల తరబడి నెట్స్ వెనుక నిలబడి ప్లేయర్ల తప్పులను సరిదిద్దే హ్యాండ్స్-ఆన్ మెంటార్.. అతని రాక ఢిల్లీ టీమ్‌కు కొండంత బలాన్ని ఇస్తుందని వెల్లడించాడు.

**దాదాతో జతకట్టనున్న సిక్సర్ల కింగ్:**
ఐపీఎల్‌లో జరిగిన అంతర్గత ఒప్పందం ప్రకారం.. రాబోయే రెండేళ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాధ్యతలను జీూఔ గ్రూప్ చూసుకోనుంది. జీూఔ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మళ్లీ మెన్స్ టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇస్తున్నాడు. ఇటీవల సౌతాఫ్రికా T20 (SA20) లీగ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లిన దాదాను.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ హెడ్ కోచ్‌గా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. దీంతో గంగూలీ-యువరాజ్ సింగ్ ల సూపర్ హిట్ కాంబినేషన్‌ను మనం మళ్లీ ఢిల్లీ డగౌట్‌లో చూడబోతున్నాం.

**కెప్టెన్ గా కేఎల్ రాహుల్?.. పంత్ వర్సెస్ కుల్దీప్ ట్రేడ్:**
ఈ కోచింగ్ మార్పులతో పాటు ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ మేనేజ్‌మెంట్‌లో మరికొన్ని ఊహించని ట్విస్టులు కూడా ఉన్నాయి. ఐపీఎల్ 2027 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ ను నియమించబోతున్నట్లు టాక్ నడుస్తుంది. అలాగే లక్నో సూపర్ జెయింట్స్ మాజీ కెప్టెన్ రిషభ్ పంత్‌ను మళ్లీ ఢిల్లీలోకి తెచ్చుకుని.. బదులుగా ఢిల్లీ స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను లక్నో టీమ్‌కు ట్రేడ్ చేసేందుకు భారీ స్కెచ్ నడుస్తోందట.

# కోహ్లీ-రోహిత్‌కు 2027 వరల్డ్ కప్ డోర్ క్లోజ్.. బీసీసీఐ సైలెన్స్‌తో పెరిగిన ఉత్కంఠ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో దూసుకుపోతోంది. వచ్చే ఏడాది (2027) జరగబోయే వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా బీసీసీఐ ఇప్పటి నుంచే రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తోంది. అయితే భారత క్రికెట్ అభిమానుల మైండ్‌లో మెదులుతున్న ఒకే ఒక్క బిగ్గెస్ట్ క్వశ్చన్.. రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఈ మెగా టోర్నీలో ఆడతారా లేదా?.. ఈ హాట్ టాపిక్‌పై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పందించారు. కానీ, ఆయన ఈ ప్లాన్స్‌పై మౌనంగా ఉన్నారు.. ఇవన్నీ బోర్డ్‌రూమ్ సీక్రెట్స్ అంటూ మాట దాటేశారు.

**వ్యూహాత్మక చర్చలు.. బయటకు చెప్పలేం:**
వరల్డ్ కప్ ప్రణాళికలపై దేవజిత్ సైకియా పీటీఐ (ౖఖ×) తో మాట్లాడుతూ.. బోర్డులో చాలా అనుభవజ్ఞులైన నిపుణులు, సెలెక్టర్లు ఉన్నారని, నిర్ణయాలన్నీ అందరితో చర్చించి తీసుకుంటామని చెప్పారు. ఇవి వ్యూహాత్మక (హ్తీఞవస్త్రఱఎ) చర్చలు కాబట్టి, వీటిని మీడియా ముందు గానీ, పబ్లిక్‌గా గానీ రివీల్ చేయడానికి తనకు అనుమతి లేదని, ఇలాంటి విషయాలు బోర్డ్‌రూమ్‌లోనే ఉండాలని ఆయన తేల్చి చెప్పారు. ఒకవైపు కోచ్ గౌతమ్ గంభీర్ యంగ్ టీమ్‌ను బిల్డ్ చేయాలని చూస్తుంటే.. రోహిత్, కోహ్లీలు మాత్రం వరల్డ్ కప్ ఆడాలని కసితో ఉన్న తరుణంలో ఈ కామెంట్స్ ఆసక్తికరంగా మారాయి.

**రోహిత్, విరాట్ ఫామ్ కీలకం:**
కెరీర్ చివరి దశలో ఉన్నా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలలో ఇంకా చాలా క్రికెట్ మిగిలే ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.. కోహ్లీ ఐపీఎల్ 2026 లో అద్భుతమైన ఫామ్‌తో అత్యధిక పరుగులు చేసిన టాప్-4 బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు. గాయం కారణంగా ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమైనప్పటికీ.. త్వరలోనే ఇంగ్లాండ్ సిరీస్ నాటికి టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇవ్వనున్నాడు. మరోవైపు, ఐపీఎల్ 2025 సీజన్ ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్‌కు అంతగా కలిసిరాలేదు (9 మ్యాచ్‌ల్లో 283 రన్స్ ). కానీ, ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో 48 రన్స్ కొట్టి మంచి టచ్‌లో కనిపించాడు. వరల్డ్ కప్ లోపు తన పాత ఫామ్‌ను అందుకోవాలని హిట్ మ్యాన్ చూస్తున్నాడు.

# వెంకటేష్ డబుల్ ధమాకా..100 రోజుల్లో 2 సినిమాలు!

విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం..

**దసరా బరిలో ఆదర్శ కుటుంబం:**
వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.



**స్టార్‌డమ్ నిర్వచనాలను మారుస్తున్న వర్ధమాన బహుభాషా తార కావ్య థాపర్**

**సంక్రాంతి విందుగా 'వెంకీ - అనిల్' 5వ చిత్రం:**
'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో గురువారమే ఘనంగా ప్రారంభ మైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.



**వంద రోజుల్లో 2 మూవీస్ :**
అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీర్తి సురేష్, కృతిశెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ కి జీవీ మ్యూజిక్ అందిస్తున్నాడు సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇక వెంకటేష్ నటించిన మూడు సినిమాలు ఒకే ఏడాదిలో విడుదల కావడం, అందులో రెండు సినిమాలు కేవలం వంద రోజుల గ్యాప్‌లో రావడం ప్రత్యేకం.వెంకటేష్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు వస్తుండటంతో అటు ఫ్యాన్స్, ఇటు టాలీవుడ్ థియేటర్ల యజమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇక త్రివిక్రమ్ క్లాస్ ఫ్యామిలీ ఎమోషన్స్, అనిల్ రావిపూడి ఊరమాస్ కామెడీ మార్క్.. ఈ రెండూ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తాయో చూడాలి. ఇక ఫుల్ ఫామ్ లో ఉన్న వెంకటేష్, రాబోయే దసరా, సంక్రాంతి సీజన్లను తన సినిమాలతో ఎలా రూల్ చేస్తారో చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965